ప్రజల మాట ప్రగతి బాట

జహీరాబాద్ నియోజకవర్గం



ఝరాసంగం: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- ఝరాసంగం మండలంలో ప్రచారం
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఇంటింటికీ బీఆర్ఎస్ కార్యకర్తల ప్రచారం

ఝరాసంగం/ న్యాల్‌కల్/ కోహీర్, నవంబర్ 20 : జహీరాబాద్ నియోజకవర్గంలో నాన్ లోకల్ వ్యక్తులకు స్థానం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం ఝరాసంగం మండలంలోని సిద్దాపూర్, వనంపల్లి, చిలేపల్లి తండా, ఎల్గోయి గ్రామాల్లో ప్రచార రథంపై వాడవాడల్లో పర్యటిస్తూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ అభివృద్ధి,



కోహీర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు ప్రచారం

సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. ప్రచారంలో మాణిక్‌రావు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురై రైతులు అరిగోస పడ్డారన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ముందుచూపుతో ప్రాజెక్టులు నిర్మించి, రైతుబంధు పథకంతో 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి వ్యవసాయన్ని పండుగగా మార్చరని తెలిపారు. ఆడబిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మి, వృద్ధులు, దివ్యాంగులకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్ పథకాలు పేదలకు మేలు చేశాయన్నారు. ఝరాసంగం మండలం అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను ముడోసారి సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పదేండ్లుగా మీ కష్టసుఖాల్లో పాలు పంచుకున్న తనను ఆదరించి, ఓట్లేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో సీడీసీ చైర్మన్ ఉమకాంత్‌పాటిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్‌లు ఓంప్రకాశ్‌పాటిల్, సంగారెడ్డి, చిన్నసంగయ్య, విజయ్‌కుమార్‌రాథోడ్, నాయకులు అజీజ్, హఫీజ్ పహిల్వాన్, విజేందర్‌రెడ్డి, వినీలానరేశ్, సంజీవ్‌రెడ్డి, బసిరెడ్డి పాల్గొన్నారు.

### న్యాల్‌కల్ మండలంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.రవీందర్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావుకు మద్దతుగా న్యాల్‌కల్ మండలంలోని హద్నూర్, మల్గి, కాకిజనవాడ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. స్థానిక నాయకులతో కలిసి ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా మాణిక్‌రావు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మారుతీ యాదవ్, ఆత్మకమిటీ డైరెక్టర్ రాజు, ఎంపీటీసీలు శివానంద శ్రీపతి, పురుషోత్తంరెడ్డి, ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు షబ్బీర్‌ఖాన్, నాయకులు మహేశ్, బక్కారెడ్డి, ఆశప్ప, రవీందర్, స్వామిదాస్, షకీల్ హైమద్, కార్తీక్, విఠల్, ఖలీల్ మియా, సాయినాథ్, బస్వరాజ్, ముల్తాని, పండిత్ ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రచారానికి జడ్పీటీసీ రాందాస్ దూరం..?

- త్వరలో బీఆర్ఎస్‌లో చేరే అవకాశం

కోహీర్, నవంబర్ 20 : జడ్పీటీసీ గరుగుబాయి రాందాస్ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. జహీరాబాద్ అసెంబ్లీ స్థానం దళితులకు కేటాయించినప్పటికీ కాంగ్రెస్‌లో అగ్రవర్ణాల పెత్తనం కొనసాగుతుండడంపై జడ్పీటీసీ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి సోమవారం సిద్దాపూర్, గొటిగార్‌పల్లి, బడంపేట, పర్సపల్లి, మనియార్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారానికి హాజరుకాలేదు. ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో ప్రచారానికి రావడం లేదని, జడ్పీటీసీ రాందాస్ బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని అనుచరులు పేర్కొంటున్నారు.

### కోహీర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

కోహీర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి, మాణిక్‌రావుకు ఓటేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, ఆలయ కమిటీ చైర్మన్ రాజు, సర్పంచ్ రమేశ్, ఎంపీటీసీ బక్కారెడ్డి, విఠల్‌రెడ్డి, కలీం, గణేశ్‌రెడ్డి, కరణ్, రియాజ్ పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : హద్నూర్‌లో కారు గుర్తుకు ఓటు వేసి, మాణిక్‌రావును గెలిపించాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్



న్యాల్‌కల్ : కాకిజనవాడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు




న్యాల్‌కల్ : మల్గిలో బీఆర్ఎస్ మెనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు మారుతీయాదవ్

## మిర్జాపూర్(బీ) పీజీ కళాశాలను రద్దు చేయొద్దని ఆందోళన

- కోఎడ్యుకేషన్‌ను ఏర్పాటు చేయాలి
- డిమాండ్ ఉన్న కోర్సులు ప్రవేశపెట్టాలి
- ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం అందజేసిన పీజీ కళాశాల విద్యార్థులు

జహీరాబాద్/న్యాల్‌కల్, నవంబర్ 20 : మండలంలోని మిర్జాపూర్(బీ) గ్రామంలో 40 ఏండ్ల క్రితం 50 ఎకరాల విస్తీర్ణంలో అన్నివసతులతో ఏర్పాటు చేసిన ఉస్మానియా యూనివర్సిటీ పీజీ కశాళాలను ఎత్తివేయకుండా చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరారు. ఫస్టియర్‌లో విద్యార్థులు చేరడం లేదనే సాకుతో కళాశాలను ఎత్తివేసేందుకు యూనివర్సిటీ అధికారులు ప్రయత్నిస్తున్నారని విద్యార్థులు ఆందోళనకు దిగారు. మిర్జాపూర్(బీ)లోని బీదర్ – జహీరాబాద్ ప్రధాన రోడ్డుపై ధర్నా, రాస్తారోకో చేపట్టడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కళాశాలలో ఫస్టియర్ కోర్సుల్లో మహబూబ్‌నగర్, సంగారెడ్డి, నల్గొండ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో చేరగా, 40 సీట్లు ఖాళీగా ఉన్నాయి. విద్యార్థులు చేరడం లేదని, కళాశాలలో చేరిన విద్యార్థులను ప్రైవేటు కళాశాలకు వెళ్లాలని యూనివర్సిటీ అధికారులు సూచించారని వాపోయారు. కళాశాలలోని రెండు కోర్సుల్లో గతంలో ఫిజికల్ కెమిస్ట్రీ ఎత్తివేశారన్నారు. ఇప్పుడు ఆర్గానిక్ కెమిస్ట్రీ కోర్సు ఎత్తివేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులు రావడం లేదనే సాకుతో కళాశాలను ఎత్తివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మిర్జాపూర్(బీ) పీజీ కళాశాలను కో–ఎడ్యుకేషన్‌గా చేసి, డిమాండ్ ఉన్న ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ కెమిస్ట్రీ, ఎంకాం కంప్యూటర్ కోర్సులు ప్రవేశపెడితే విద్యార్థులకు మేలు జరుగుతుందని తెలిపారు.

రోడ్డుపై విద్యార్థులు ఆందోళన చేస్తుండడంతో జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశ్, హద్నూర్ ఎస్సై రామానాయుడు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి, ప్రిన్సిపాల్ డాక్టర్ శివశంకర్‌తో సమావేశమయ్యారు. సమస్యలను ఉస్మానియా యూనివర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు. ఆనంతరం కళాశాలకు చెందిన విద్యార్థులు జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కళాశాలను ఎత్తివేయకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయం చేయాలని కోరారు. సీఎం కేసీఆర్‌కు సమస్యను వివరిస్తామనని హామీ ఇచ్చారు.



పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్‌తో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్, ఎస్సై రామానాయుడు



జహీరాబాద్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న పీజీ కళాశాల విద్యార్థులు

## వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్‌కు వీడ్కోలు



ఉపేందర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, అధ్యాపకులు

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 20 : తారా ప్రభుత్వ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసి నల్గొండ ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రమోషన్‌పై వెళ్లిన డాక్టర్ ఉపేందర్‌కు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మాట్లాడుతూ.. తారా కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్‌గా, గణిత శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందించారన్నారు. విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చి తారా కళాశాలకు గుర్తింపు తెచ్చారని కొనియాడారు. కళాశాలలో విద్యార్థులకు ఉచితం గా పుస్తకాలు ఇచ్చారని గుర్తు చేశారు. అనంతరం ఉపేందర్‌ను ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, అధ్యాపక బృందం సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, అధ్యాపకులు వెంకటేశం, అభిజిత్, రాపోలు శ్రీనివాస్, జోత్స్న, మంజుశ్రీ, పద్మజ, శ్రీధర్, శ్రావణి, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాతాశిశు సంరక్షణకు కృషి చేయాలి

న్యాల్‌కల్, నవంబర్ 20 : మాతాశిశు సంరక్షణకు ఆశవర్కర్లు కృషి చేయాలని మిర్జాపూర్(బీ) ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నృపేన్‌చక్రవర్తి అన్నారు. సోమవారం ఆరోగ్యకేంద్రంలో ఆశ వర్కర్లకు హెచ్‌బీవైసీ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంపిణీ చేసిన కిట్లతో ఆరోగ్యకేంద్రం పరిధిలోని గ్రామాల్లో 15 నెలల లోపు ఉన్న శిశువులకు పరీక్షలు చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్యామల, మల్లికార్జున్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.